APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శనివారం, 25 అక్టోబర్ 2025 | సంపుటి : 17 సంచిక : 58 | పేజీలు 12 | వెల : 5/-

## తెలంగాణను వదలని వానలు..

**తెలంగాణ:** వాతావరణ శాఖ తెలంగాణలోని పలు జిల్లాలకు కీలక అలర్ట్ జారీ చేసింది. మరో రెండు రోజులు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం శుక్రవారం నాటికి తీవ్ర వాయు గుండంగా మారనుంది అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. దీని ప్రభావం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు అంత టా ఉందని తెలిపారు. ఇదిలా ఉండగానే బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడిందని.. ఇది అండమాన్ నికోబార్ దీవులకు.. పశ్చిమంగా విస్తరిం చిందని వాతావరణ శాఖ అధికారు లు తెలిపారు. మరో రెండు రోజుల్లో ఇది తీవ్ర వాయుగుం డంగా మారనుందని.. దీని ప్రభావం వల్ల తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రెండు రోజులు అనగా శుక్ర, శని వారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

# మృత్యు శకటం

## మంటల్లో కాలి బూడిదయిన బస్సు

## ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి



ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రైవేట్‌ట్రావెల్స్ బస్సు

బైక్‌ను ఈడ్చుకుపోవడంతో చెలరేగిన మంటలు

నడిరోడ్డుపై నిలువునా తగలబడిపోయిన బస్సు

> 02

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా దుర్ఘటన

ద్విచక్ర వాహనదారుడూ దుర్మరణం

డ్రైవర్ నిర్లక్ష్యమే వారికి మరణశాసనం

**నీలగిరి వార్త ప్రతినిధి**

ఏసీ స్లీపర్ బస్సు.. బయటంతా ముసురు.. వెచ్చగా దుప్పట్లు కప్పుకొని గాఢనిద్రలో ఉన్నారు ప్రయాణికులు కానీ అదే ఆఖరి నిద్ర అవుతుందని.. తమ జీవితం కాసేపట్లో ముగిసిపోతుందని ఆ క్షణం వారెవ్వరికీ తెలియదువాయువేగంతో దూసుకుపోతున్న బస్సులో చెలరేగిన మంటలు.. తప్పించుకునే దారిలేక ప్రయాణికుల ఆర్తనాదాలు మాటలకందని విషాదానికి సాక్ష్యాలుగా మిగిలాయి..19 మంది నిండు ప్రాణాలు నిలువెత్తు మంటల్లో బూడిదయిపోయాయి

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

### విక్టోరియా పార్లమెంట్ సందర్శన

**హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 24:** ఆస్ట్రేలి యాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శిం చారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన పక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబి లిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగా ణ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు.



## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా

### నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి

బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు




**హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 24:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తు-న్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలే-సారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరు-ద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెం-డర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే

-మిగతా 2లో

### తెలంగాణ ప్రభుత్వం మరో

## కీలక నిర్ణయం

### ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు

హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

### అంగన్‌వాడీ కేంద్రాలకు

## సక్రమంగా సరకులు

### సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్:** అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని

-మిగతా 2లో



## సిఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

హైదరాబాద్:టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో వివాహ బంధంలో అడుగు పెట్టనున్నారు. నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. పెళ్లి పనుల్లో

-మిగతా 2లో

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

### తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి

### నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు

**హైదరాబాద్:**జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి

-మిగతా 2లో

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా

మొదటి పేజీ తరువాయి

వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే



పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామీ ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# మృత్యుశకటం

## కర్నూలు శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**కర్నూలు,నీలగిరి వార్త అక్టోబర్ 24:** కర్నూలు నగర శివారులో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి తగలబడిపోయింది. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ద్విచక్రవాహనదారుడు కూడా ప్రాణాలు కోల్పోయారు. తెల్లవారుజామున అందరూ గాఢనిద్రలో ఉన్న సమయంలో బస్సు ప్రమాదానికి గురై మంటలు వ్యాపించడం, డ్రైవర్లు వెంటనే అప్రమత్తం చేయకపోవడంతో ప్రయాణికులు తప్పించుకునే అవకాశం లేక మంటల్లో మాడిమసైపోయారు. కొందరు ప్రయాణికులకు మెలకువ వచ్చినప్పటికీ ప్రమాద తీవ్రతకు బస్సు తలుపులు మూసుకుపోవడంతో అందులోనే చిక్కుకుపోయారు. రక్షించండి అంటూ పెద్దఎత్తున ఆర్తనాదాలు చేసినా కాపాడేవారు కరవయ్యారు. కొందరు అద్దాలు బద్దలుకొట్టి బయటపడగా.. మిగతా వారు పొగకు స్పృహ కోల్పోయి బస్సుతో పాటే బూడిదవడం తీవ్ర విషాదం నింపింది.

ప్రమాదం జరిగే సమయానికి బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 44 మంది ప్రయాణికులు (ఇందులో నలురు చిన్నారులు) ఉన్నారు. ప్రమాదంలో 19 మంది సజీవదహనమవగా.. డ్రైవర్లు, ప్రయాణికులు కలిపి మొత్తం 27 మంది ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం, అగ్నిప్రమాదం జరిగితే ఆర్పేందుకు, ప్రమాదం జరిగితే బయటపడేందుకు ఎలాంటి ఏర్పాట్లు వాహనంలో లేకపోవడం, ప్రయాణికులను అప్రమత్తం చేయకుండా డ్రైవర్లు చోద్యం చూడటం, కనీసం అద్దాలు పగలగొట్టే ప్రయత్నం కూడా చేయకపోవడం.. నిండు జీవితాలను నిలువునా బూడిద చేశాయి.

### బైక్‌ను ఢీకొట్టి.. ఆపకుండా దూసుకెళ్లి

వేమూరి కావేరి (వి.కావేరి) ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు (డీడీ 01ఎన్ 9490) గురువారం రాత్రి 9.40 గంటలకు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నుంచి బెంగళూరుకు బయలుదేరింది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో కర్నూలు శివారులోని కల్లూరు మండలం చిన్నటేకూరు దాటిన తర్వాత చెట్లమల్లాపురం గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. కర్నూలు ప్రజానగర్‌కు చెందిన ద్విచక్రవాహనదారు శివశంకర్ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనం బస్సు కింద ఇరుక్కుపోయింది. వేగంగా దూసుకెళ్తున్న బస్సు సుమారు 200 మీటర్ల దూరం బైక్‌ను ఈడ్చుకెళ్లిన తర్వాత ఆగింది. ఆ రాపిడికి ద్విచక్రవాహనం ట్యాంక్ నుంచి పెట్రోల్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు డ్రైవర్, ప్రత్యామ్నాయ డ్రైవర్ కిందికి దిగి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటలు వేగంగా వ్యాపిస్తుండటంతో ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి బస్సు తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. హైడ్రాలిక్ తలుపుభాగం దగ్గరున్న చిన్నపాటి సిలిండర్ పేలిపోవడం, కింద ద్విచక్రవాహనం ఇరుక్కుపోయిన నేపథ్యంలో వైరింగ్ వ్యవస్థ దెబ్బతినడంతో బస్సు తలుపులు తెరుచుకోలేదు.

### ప్రయాణికుల ప్రయత్నాలు విఫలం

బస్సు ద్విచక్రవాహనాన్ని ఈడ్చుకుపోయిన సమయంలో భారీగా శబ్దం వచ్చింది. దీనికితోడు సిలిండర్ పేలడంతో ఆ శబ్దానికి గాఢనిద్రలో ఉన్న కొందరు ప్రయాణికులు డ్రైవర్ క్యాబిన్‌లోకి వచ్చారు. కిందకు దిగాలని తలుపులు తెరిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో డ్రైవర్ సీటు పక్కనున్న చిన్న తలుపుల నుంచి బయటకు

> 'కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మరణించినవారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి పరిహారం అందిస్తాం'. ప్రధాని మోదీ

చూడగా అప్పటికే అగ్ని కీలలు వ్యాపిస్తున్నాయి. వెంటనే కొందరు డ్రైవర్ పక్కనున్న తలుపుల అద్దాలను బద్దలుకొట్టి బయటకు దూకేశారు. బస్సులోని మరికొందరిని కూడా నిద్ర లేపారు. బస్సు అత్యవసర ద్వారాలు తెరుద్దామని ప్రయత్నించినా అవి తెరుచుకోలేదు. దీంతో నెలకుర్తి రమేశ్ అనే వ్యక్తి తన బెర్తు పక్కనున్న కిటికీ అద్దాన్ని బద్దలు కొట్టారు. అతికష్టం మీద తన భార్య, పిల్లలను కిందకి దింపగలిగారు. ఆ సమయంలో మరో వ్యక్తి బస్సు వెనక అద్దాన్ని బద్దలుకొట్టడంతో అక్కడి నుంచి మరికొందరు బయటపడ్డారు. ఇలా 27 మంది ప్రాణాలు దక్కించుకోగలిగారు.

### పొగకు స్పృహతప్పి.. సజీవ దహనమయ్యారు

కింద మొదలైన మంటలు క్రమంగా వ్యాపించి బస్సు డీజిల్ ట్యాంకు కూడా అంటుకుంది. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు బస్సును చుట్టుముట్టాయి. నిమిషాల వ్యవధిలోనే లోపలి భాగానికి వ్యాపించాయి. కర్టెన్లకు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. లోపలంతా మంటలు, దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో నిద్రలో నుంచి లేచిన ప్రయాణికులు రక్షించండి.. కాపాడండి... అంటూ గట్టిగా కేకలేశారు. ప్రవేశ ద్వారం, అత్యవసర ద్వారాల తలుపులు మూసుకుపోవడంతో బయట ఉన్నవారికి వారిని ఎలా రక్షించాలో అర్థంకాక చూస్తుండిపోయారు. బద్దలు కొట్టిన కిటికీల దగ్గరకు వెళ్లేందుకు కూడా దారి కనపడకపోవడం, మరోపక్క దట్టంగా అలుముకున్న పొగ కారణంగా ప్రయాణికులు తప్పించుకునే మార్గాలన్నీ మూసుకుపోయాయి. దీంతో బస్సులోనే చిక్కుకుపోయిన 19 మంది పొగ తీవ్రతకు స్పృహ కోల్పోయి.. అక్కడే సజీవ దహనమయ్యారు.

### కిటికీలు పగలగొట్టకుండా చోద్యం చూశారు

తలుపులు మూసుకుపోయినప్పుడు బస్సులోని ప్రయాణికులను రక్షించేందుకు డ్రైవర్లు కిటికీల అద్దాలు బద్దలుకొట్టి ఉంటే అందరూ సురక్షితంగా బయటపడేవారు. వారు అలాంటి ప్రయత్నాలేమీ చేయకుండా చోద్యం చూశారు. అద్దాలు పగలగొట్టేందుకు చిన్నపాటి సుత్తులు అందుబాటులో ఉంచి ఉంటే ప్రయాణికులే అద్దాలను బద్దలుకొట్టుకుని బయటపడి ఉండేవారు. బస్సులో అవి కూడా లేకపోవడంతో కొందరు చేతులతోనే అద్దాలను గట్టిగా బాదారు. ఈ క్రమంలో ప్రమాదం నుంచి బయటపడిన కొందరి చేతులకు గాయాలయ్యాయి.

### డ్రైవర్ వాదన మరోలా..

ప్రమాదం జరిగిన సమయంలో బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య పరారయ్యాడు. ప్రత్యామ్నాయ డ్రైవర్ శివ మాత్రం పోలీసులకు మరో వాదన వినిపించారు. 'ద్విచక్రవాహనదారుణ్ని అంతకుముందే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అతని మృతదేహం రోడ్డు పక్కన పడి ఉంది. ద్విచక్రవాహనం మాత్రం రోడ్డు మధ్యలో పడిపోయింది. మా బస్సు వేగంగా వెళుతుండటంతో దగ్గరికి వచ్చేవరకు ఆ బైక్ కనిపించలేదు. ఆకస్మికంగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరిగే ఆస్కారం ఉండటంతో ఆ ద్విచక్రవాహనంపై నుంచి బస్సును పోనిచ్చే ప్రయత్నం చేశాం. ద్విచక్రవాహనం బస్సు కింద ఇరుక్కుపోవడంతో ముందుకు వెళ్లలేకపోయాం. మా బస్సే ఆ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లయితే శివశంకర్ మృతదేహం కూడా బస్సు కింద పడి నుజ్జునుజ్జయ్యేది' అని శివ చెప్పాడు. దీంతో ఘటనకు దారితీసిన పరిస్థితిపై స్పష్టత కొరవడింది. పోలీసులు కేసు నమోదు చేసి, పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

### బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు

వి.కావేరి ట్రావెల్ సంస్థ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యపై బీఎన్ఎస్ 125(ఏ), 106(1) సెక్షన్ల కింద కల్లూరు మండలం ఉలిందకొండ ఎస్సై ధనుంజయ కేసు నమోదు చేశారు. నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం కొత్తపేటకు చెందిన నెలకుర్తి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఫిర్యాదులో ఆయన తెలిపిన వివరాల మేరకు.. నెలకుర్తి రమేష్, గోళ్ల రమేష్ సమీప బంధువులు. వరుసకు అన్నదమ్ములవుతారు. హిందుస్థాన్ యూని లీవర్ లిమిటెడ్ కంపెనీలో సేల్స్ మేనేజర్లుగా పనిచేస్తున్న వీరిద్దరూ బెంగళూరులోని సుబ్బన్నపాళెంలో ఒకే అపార్ట్‌మెంట్‌లో వేర్వేరు ఫ్లాట్లలో నివసిస్తున్నారు. దీపావళి సందర్భంగా ఇద్దరూ తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 20న హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వద్ద వి.కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కారు. నెలకుర్తి రమేష్, ఆయన భార్య శ్రీలక్ష్మి, కుమారుడు అభిరాందన్, కుమార్తె జస్మితతో కలిసి లోయర్ (ఎల్) 5, 6 సీట్లలో కూర్చున్నారు. గోళ్ల రమేష్, ఆయన భార్య అనూష, కుమార్తె మన్విత, కుమారుడు శశాంక్‌తో కలిసి అప్పర్ (యు) 5, 6 నంబరు సీట్లలో కూర్చున్నారు. వీరితో సహా 40 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో కల్లూరు మండలం చెట్లమల్లాపురం వద్ద బస్సులో పెద్ద శబ్దం రావడం.. ముందు భాగంలో మంటలు కనిపించడంతో నెలకుర్తి రమేష్ వెనుక వైపు బస్సు అద్దాన్ని పగలగొట్టి తన భార్య, ఇద్దరు పిల్లలతో బయటపడ్డారు. గొల్ల రమేష్ దంపతులు, పిల్లలు బయటకు రాలేకపోయారు. పొగ పీల్చి అస్వస్థతకు గురైన తన భార్య, ఇద్దరు పిల్లలను నెలకుర్తి రమేష్ కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి, తిరిగి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే బస్సు పూర్తిగా తగలబడిపోయి 19 మంది మృతి చెందారు. ముందు వెళ్తున్న బైకును ఢీకొట్టడంతో బస్సు కింద భాగంలో బైక్ ఇరుక్కుపోయిందని.. దాదాపు 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లడంతో పెట్రోల్ లీకై అగ్గిరవ్వలు రేగి మంటలు చెలరేగడంతో బస్సు మొత్తం కాలిపోయిందని నెలకుర్తి రమేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బస్సు డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులో కోరారు.

> 'కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమై 19 మంది చనిపోవడం తీవ్ర విచారకరం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసదుపాయాలు అందిస్తాం. సీఎం చంద్రబాబు

### పోలీసులు వచ్చేలోపే బూడిదైంది

ప్రమాద సమాచారం పోలీసులకు శుక్రవారం తెల్లవారుజామున 3.20 గంటలకు తెలిసింది. వారు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి, ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం కర్నూలుకు 18 కి.మీ దూరంలో ఉండటంతో వారు వెళ్లేసరికే బస్సు చాలావరకు కాలిపోయింది. జిల్లా కలెక్టర్ ఎ.సిరి, కర్నూలు రేంజి డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

### తప్పించుకునే క్రమంలోనే 19 మంది ఉసురు తీశారు

వి.కావేరి బస్సు ముందు వెళ్తున్న పల్సర్ బైక్‌ను ఢీకొట్టడంతో దానిపై ప్రయాణిస్తున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహం రోడ్డు పక్కన పడిపోయింది. ఘటనా స్థలంలోనే బైక్ పెట్రోల్ ట్యాంక్ మూత ఊడిపోయింది. ఈ ప్రమాదం కేసు నుంచి తప్పించుకునేందుకే డ్రైవర్ బస్సును మరింత వేగంగా నడిపి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలాగే సుమారు 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ఇక ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లోనే డ్రైవర్ బస్సును ఆపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బస్సు కింద ఇరుక్కున్న బైక్‌ను ఏదో విధంగా పక్కకు లాగేసి, అక్కడి నుంచి వెళ్లిపోవాలన్న హడావుడిలో డ్రైవర్లు ప్రయాణికులను అప్రమత్తం చేయడం మానేసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారని భావిస్తున్నారు. ప్రయాణికులను రక్షించే అవకాశం ఉన్నా సరే ఈ ప్రయత్నాల్లో కాలయాపన చేశారు. మంటలు అంత పెద్దఎత్తున వ్యాపిస్తాయని ఊహించకపోవడం, బస్సు తలుపులు మూసుకుపోవడం.. చివరికి 19 మంది ప్రాణాలు తీసింది.

# పాముకాటుకు గురై డిగ్రీ విద్యార్థి మృతి

## కేసు నమోదు చేసిన పోలీసులు

**పెద్దపల్లి,నీలగిరి వార్త అక్టోబర్ 24:** దీపావళి సెలవులకు ఇంటికి వచ్చిన డిగ్రీ విద్యార్థిని పాముకాటుకు గురై మృతి చెందింది. ఈ విషాద ఘటన పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోరూపు నారాయణపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రం అక్షిత(18) అనే డిగ్రీ విద్యార్థినికి శుక్రవారం పాముకాటుకు గురై మృత్యువాత పడింది. అక్షిత సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల డిగ్రీ కాలేజీలో చదువుతోంది. దీపావళి పండుగ సందర్భంగా సెలవులు కావడంతో ఇంటికి వచ్చింది. శుక్రవారం కాలేజీకి పోతా అంటే తల్లి శుక్రవారం రోజు ఎందుకు వద్దు అనడంతో ఇంటి వద్దనే ఉండిపోయింది. తండ్రి శ్రీనివాస్ దివ్యాంగుడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో తల్లి కోమల కూలీ చేస్తేనే కుటుంబ పోషణ సాగుతుంది. దీంతో బిడ్డను ఇంటి వద్ద ఉంచి తల్లి పత్తి పంటను ఏరెందుకు కూలికి వెళ్ళింది. ఇంటి వద్ద అక్షిత కుర్చీలో కూర్చొని హోంవర్క్ చేసుకుంటుండగా పాము కాలుకు కాటు వేసింది. దీంతో వెంటనే తేరుకుని తనను ఏదో కుట్టిందని అరవడంతో ఇంటి పరిసర ప్రాంత ప్రజలు పరిగెత్తుకు వచ్చి చూడగా కుర్చీ కింద పాము ఉన్నట్లు గుర్తించారు. పామును కొడదామని లోపే అక్కడి నుంచి పారిపోయింది. విషయం తల్లికి ఫోన్ ద్వారా తెలియజేయడంతో ఇంటికి వచ్చి అక్షితను మొదటగా తీసుకువెళ్లి అక్కడి నుంచి 108 అంబులెన్స్‌లో కరీంనగర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. డిగ్రీ విద్యార్థి పాముకాటుతో మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదం నింపింది. తల్లి, కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. శ్రీనివాస్ గౌడ్, కోమల దంపతులకు ఇద్దరు కూతుళ్లు కాగా అక్షిత పెద్దది. ఈ మేరకు పోత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోచారంలో ప్రహారీగోడ తొలగింపు

## హైడ్రా చర్యలతో స్థానికుల ఆనందం

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 24:** ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో సుమారు రూ.60 వేల కోట్ల విలువైన వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. చెరువులు, కుంటలకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించి పునరుద్ధరిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పోచారంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను శుక్రవారం హైడ్రా తొలగించి 8 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించింది. 1978లో 27 ఎకరాల ఎకరాల్లో 400 ప్లాట్లతో జీపీ లే అవుట్ ఏర్పాటు చేయగా.. అందులో ఓ వ్యక్తి 6.18 ఎకరాల భూమిని తమదే అంటూ అక్రమంగా ప్రహరీ నిర్మించాడు. అక్రమ ప్రహరీపై సుమారు 8 ఏళ్లుగా పోరాడిన లే అవుట్ సొసైటీ.. చివరకు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేసింది. సొసైటీ సభ్యుల ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా నిర్మించినట్లు గుర్తించారు. దీంతో ప్రహరీ గోడను తొలగించారు హైడ్రా సిబ్బంది. 8 ఏళ్లుగా ఉన్న సమస్యకు హైడ్రాతో పరిష్కారం లభించడంతో హైడ్రా చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# సిఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

మొదటి పేజీ తరువాయి

బిజీగా ఉన్న నారా రోహిత్.. శుక్రవా రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ – శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 25న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలవుతాయి. అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం జరగనుంది. అక్టోబర్ 28న మెహందీ వేడుక, 29న సంగీత్ నైట్ నిర్వహించనున్నారు. చివరగా, అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు – భువనేశ్వరి దంపతులు పెద్దలుగా ఈ వివాహ వేడుకలో పాల్గొననున్నారు. రోహిత్, శిరీషల పరిచయం వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. వారిద్దరూ కలిసి నటించిన 'ప్రతినిధి?2' సినిమా షూటింగ్ సమయంలోనే స్నేహం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో వీరి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. అయితే, నిశ్చితార్థం జరిగిన కొద్ది కాలానికే రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో పెళ్లిని వాయిదా పడింది. దాదాపు ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి తేదీ ఖరారు చేశారు. సినీ పరిశ్రమలో ఈ వివాహం'ఈ ఏడాది అత్యంత ఆకర్షణీయమైన స్టార్ వెడ్డింగ్'గా నిలవనుంది.

# ఒక్కో డీసీసీకి 3 పేర్లు!

## సామాజిక వర్గాల వారీగా ప్రతిపాదించిన పరిశీలకులు

### పేర్ల ప్రతిపాదనలపై నేడు ఏఐసీసీ సమీక్ష

#### ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్‌రెడ్డి, భట్టి, ఉత్తమ్, మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు అధ్యక్షుల ఎంపిక సహా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు ఢిల్లీకి రావాలని ఏఐసీసీ నుంచి రాష్ట్ర ముఖ్య నేతలకు పిలుపు వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ శనివారం ఉదయం ఢిల్లీ వెళ్లనున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యమివ్వాలని రాహుల్‌గాంధీ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బలమున్న నేతల పైరవీలకు ఆస్కారం లేకుండా ఇతర రాష్ట్రాల నేతలను ఏఐసీసీ తెలంగాణలోని అన్ని జిల్లాలకు పరిశీలకులుగా పంపింది. వారు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించారు. వారు ఒక్కో డీసీసీకి 3 పేర్లను సామాజిక వర్గాల వారీగా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. శనివారం, ఆదివారం కూడా ఢిల్లీలో కీలక భేటీలు ఉంటాయని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సహా ఇతర అంశాలపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, మీనాక్షిల భేటీ ఉంటుందని సమాచారం. ఇతర ముఖ్యనేతలు కూడా పాల్గొనే సమావేశంలో పార్టీ, ప్రభుత్వం, మంత్రుల పనితీరు తదితర అంశాల గురించి చర్చిస్తారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**అమరావతి:** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించా లని ఆదేశించారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యు లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# ..సక్రమంగా సరకులు

మొదటి పేజీ తరువాయి

పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# నచ్చినట్లు చేస్తామంటే కుదరదు

## నిబంధనలు పాటించాల్సిందే

### మద్యం దరఖాస్తుల గడువు పొడిగింపులో చట్టబద్ధతేంటో చెప్పాలి

### ప్రభుత్వానికి తేల్చి చెప్పిన హైకోర్టు

హైదరాబాద్: మద్యం దుకాణాల కేటాయింపు నిబంధనలను రూపొందించి వాటిని ఉల్లంఘించడం ఏమిటని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించడం కుదరదని, నిబంధనల ప్రకారమే వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించడానికి ఉన్న చట్టబద్ధత ఏమిటో చెప్పాలంది. చట్టబద్ధతలేకుండా గడువు పొడిగింపు జరిగినట్లయితే దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. ఈనెల 18 వరకు స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా దుకాణాల కేటాయింపు ప్రక్రియ కొనసాగించవచ్చంది. దరఖాస్తుల గడువును 18 నుంచి 23వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన డి.వెంకటేశ్వరరావు మరో నలుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.తుకారాంజీ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ గడువు పొడిగింపునకు నిబంధనలు అనుమతించవని తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటే హైకోర్టు గడువు పొడిగింపును రద్దు చేసిందన్నారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18న రాజకీయ బంద్‌కు పిలుపునివ్వడంతోపాటు సాంకేతిక సమస్యలు తలెత్తాయని అందువల్ల గడువు పొడిగించినట్లు తెలిపారు. ఈనెల 18 వరకు 89,343 దరఖాస్తులు వచ్చాయని, పొడిగింపు తరువాత కేవలం 5,793 అందాయన్నారు. ఎంపిక ప్రక్రియలో మార్పులు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందన్నారు. ఒక్క రోజు గడువు ఇస్తే సుప్రీంకోర్టు తీర్పులతో సహా ప్రభుత్వ వివరణను ఇస్తామనడంతో న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను శనివారానికి వాయిదా వేశారు.

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి

అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం

25.10.2025


# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్ డి ఓ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఆర్ డి ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన టి.సుమా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్ డి ఓ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్ డి ఓ గా నియమితులైన సుమా గతం లో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజెషన్ గా సేవలు అందించారు.



# గురుకుల విద్యాలయలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి,ఎమ్మెల్యేలు

**తాండూరు,అక్టోబర్ 24 నీలగిరివార్త :**

తాండూర్ పర్యటనలో భాగంగా పట్టణంలోని మైనారిటీ గురుకుల, సోషల్ వెల్ఫేర్ గురుకులను రాష్ట్ర మంత్రి శ్రీహరి , స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయలు, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో గల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్ కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి.రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గోని దున్నరాజుల ప్రదర్శనను వీక్షించారు.అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే ని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం కులవృత్తులా కూటిరా పరిశ్రమా అని కొనియాడారు. యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా బాల్యం, నా జీవన విధంగా అన్ని కులాలతో ముడిపడిఉందని సదర్ సమ్మేళనంలో గుర్తుచేసారు..

ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య మరియు కాలనీవాసులు యాదవ్ సంఘ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తాండూరులో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీహరి

**తాండూరు,అక్టోబర్24 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ పరిధిలో రూ. 50 లక్షల వ్యయంతో ముదిరాజ్ భవన నిర్మాణానికి రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. శుక్రవారం తాండూరులోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో తాండూర్ శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డితో కలిసి ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు బాల్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానం తో సమానం

- అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం.
- పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం కార్యక్రమం ఏర్పాటు.
- నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పోలీసు అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పి గారి వెంట అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, ఆర్ ఎస్ ఐలు అశోక్, రాజశేఖర్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పౌరులు పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు అమర వీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన సికి సెల్ సొసైటీ వారు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.







పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ వారు కలిసి 100 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఎఆర్ డిఎస్పి నరసింహా చారి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్,ఆర్ ఎస్ ఐ లు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సమ్మె కు బీసీ సంఘాల మద్దతు...

**ఎన్నం ప్రకాష్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం**

**కరీంనగర్ ప్రతినిధి నిలగిరి వార్త:**

బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల పై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైంది. గతంలో జరిగిన చర్చల్లో దసరా పండుగ లోపు రూ. 600 కోట్లు, దీపావళి పండుగ లోపు మిగతా 600 కోట్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చారు. కానీ మొత్తం ఇప్పటి వరకు 1200 కోట్ల కు గాను కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయలేదు కాబట్టి ప్రైవేటు కాలేజీల యాజమాన్యంలు నవంబర్ 3 నుంచి నిర్వదిక సమ్మె చేయనున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సంఘాలు సమాఖ్య ప్రకటించింది. దీనికి సంబంధించి బీసీ సంఘాలు కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తామని మద్దతు తెలుపుతూ వివిధ కార్యక్రమాలు చేపడుతామని బీసీ సంఘాల తరుపున హామీ ఇస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన 300 కోట్లు వాటిలో సగానికి పైగా ప్రభుత్వం విద్యాసంస్థలకే విడుదల చేశారు. కావున వెంటనే 900 కోట్లు విడుదల చేసి ప్రైవేటు కాలేజీల యాజమాన్యంలను, విద్యార్థులను ఆదుకోవాలని, ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడం వలన అనేక కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలా మంది కాలేజీలు మూసి వేయడం జరిగింది. విద్యార్థుల సర్టిఫికెట్ కోసం చాలా ఇబ్బందులు పడి మధ్యలోనే చదువు ఆపివేసినారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నవంబర్ 1 లోపు 900 కోట్లు విడుదల చేసి ప్రైవేటు విద్యా సంస్థలను మరియు విద్యార్థులను ఆదుకోవాలని బీసీ సంఘాల తరుపున ఎన్నం ప్రకాష్ ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం. చాలా రోజుల తర్వాత ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తే ఇదే అదనుగా భావించి స్కాలర్షిప్ సెక్షన్, బీసీ వెల్ఫేర్ అధికారులు అందినంత వరకు ప్రైవేటు కాలేజీల యాజమాన్యంలను



జలగల పీడిస్తున్నారు. ఇలాంటి అధికారుల పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాం.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి**

**ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధిపై అవగాహన కల్పించాలి**

**సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 24:**

స్థానిక మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబ ంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళి కాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల



చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభ తరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడుపు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకు ండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి వార్త
సంపాదకీయం

# బంగారం ధరలను నిర్ణయించేదెవరు

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగుదలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి.

## వాలీబాల్ జట్టుకి ఐ పంగిడి విద్యార్థిని ఎంపిక

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీ బాల్ జట్టుకి ఐ. పంగిడి పీ.ఎంశ్రీ హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి విద్యార్థిని కొడమంచిలి నందిని ఎంపికైనది. హెచ్ఎం శ్రీరామారావు తెలిపారు. రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపికైన నందిని ఈ సందర్బంగా శుక్రవారం ఐ. పంగిడి ప్రధానోపాధ్యాయులు మంగిన శ్రీరామరావు తో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు వి. వి. శాస్త్రి, పి. వి. రవి కుమార్, షేక్ రషీదా. సిఅర్ పి వెంకటరత్నం పిడీలులు నాగేంద్ర రవికుమార్, అచ్చయ్య,మురళీ, సతీష్ తదితరులు ఎంపికైన నందిని అభినందించారు...



## ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరించిన తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు :- కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయడం అత్యంత హేయమైన చర్యని కొవ్వూరు నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ తలారి వెంకట్రావు విమర్శించారు. కొవ్వూరు వైసిపి పార్టీ కార్యాలయం శుక్రవారం ప్రజా ఉద్యమ పోస్టర్ను కొవ్వూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి తలారి వెంకట్రావు ఆవిష్కరించారు అనంతరం తలారి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి పేద వాడికి వైద్యం అందించడమే సంకల్పంతో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మించాలని శ్రీకారం చుట్టారని ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని మిగతావి నిర్మాణ దశలో ఉన్నావని కూటమి ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.ఈనెల 28న ప్రజా నిరసన కార్యక్రమం చేపడుతున్నామని కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి విజయ విహార్ సెంటర్ మీదగా ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**కలెక్టర్ ఆదేశాలతో సంయుక్త తనిఖీలి**

**- ఎడి మైన్స్ ఫణి భూషణ్ రెడ్డి**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు జిల్లా స్థాయి ఇసుక కమిటీ తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ %ద% జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ కార్యక్రమం శుక్రవారం చేపట్టడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి. జ్యోతిర్మయి, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితర జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి కొవ్వూరు మండలం దొండగుంట గ్రామంలోని డిసిల్టేషన్ రీచ్ వద్ద గల ఇసుక ర్యాంపును సందర్శించి తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా పరిమితికి మించి అధిక లోడ్‌తో వెళ్తున్న %ూా07ు+ 6881, ూా39ు 3333, ూా39ఫ 1259, ూా39ుఖ% 1249 వాహనాలు గుర్తించబడ్డాయి. వాటిని తదుపరి చర్యల కోసం సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడమైనది.అలాగే, శ్రీ పబ్బతిరెడ్డి సుధీర్ రెడ్డి, రాజవరం (వి), గంపలగూడెం (ఎం), ఎన్టీఆర్ జిల్లా వారు %ూ05ఖజు 4899, ూ07ఖఖ 6129, ూ05ఖఫ్% 3555 వాహనాలలో ఒక్కొక్క లారీకి సుమారు 36 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో, ఉచిత ఇసుక విధానం %-% 2024లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని 12.09.2025 నుండి 23.10.2025 మధ్య మొత్తం 2071 మెట్రిక్ టన్నుల ఇసుక పొందినట్లు తేలింది.అయితే, సంబంధిత గ్రామమైన రాజవరం (వి), గంపలగూడెం (ఎం) వద్ద అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎటువంటి ఇసుక నిల్వలు లేవని నిర్ధారించబడింది. దాంతో, ఇసుకను దొండగుంట గ్రామం నుండి రాజవరం పేరుతో తరలించి, వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్ల, ఆ వాహనాలను సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, చట్టపరమైన చర్యలు ప్రారంభించడమైనది.ఉచిత ఇసుక విధానం 2024 మార్గదర్శకాలను ఉల్లంఘించినవారు, పరిమితికి మించి ఇసుక రవాణా చేసినవారు లేదా నిషేధితంగా ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలించినవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులువ్యాఖ్యానించారు.ఈ తనిఖీలో పాల్గొన్న వారు:డి. ఫణి భూషణ్ రెడ్డి జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి, డి. జ్యోతిర్మయి రాయల్టీ ఇన్స్పెక్టర్,ఆంజనేయులు ఇన్స్పెక్టర్,మరియు జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేద ప్రజలకు ఆరోగ్యానికి అండ

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సీఎం సహాయనిది పేద ప్రజల ఆరోగ్యానికి అండగా ఉంటుందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు మండలం మద్దూరు, వేములురు, పంగిడి, వాడపల్లి, మద్దూరులంక, అరికిరేవుల, పసివేదల, చిడీపీ గ్రామాలకు చెందిన 13 మందికి మంజూరు కాబడిన రూ. 5,23,000/- ల విలువ గల చెక్కులనలబ్దిదారులకు శుక్రవారం కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతొన్న ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది కొండంత ధైర్యం ఇస్తుందని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ టిడిపి పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్, సుంకర సత్తిబాబు మద్దూరు సర్పంచి ఉప్పులూరు బాబ్జి బిజెపి మండల అధ్యక్షురాలు దేగల సునీత కూటమి నాయకులు




## మందు గుండు తయారీలో ప్రమాదం .... , మహిళకు తీవ్ర గాయాలు ....

**- అక్రమంగా మందు గుండు తయారీదారులతో వరుస ప్రమాదాలు -**

**చోడవరం : అక్టోబర్ 24,**

చోడవరం మండలం అంకుపాలెం గ్రామంలో శుక్రవారం మందుగుండు సామాగ్రి తయారు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అంకుపాలెంగ్రామంలో దానిబోయిన నాగేంద్ర ఇంటి వద్ద కూలి పని నిమిత్తం మందుగుండు తయారు చేయడానికి వెళ్లిన ద్వారపూడి లక్ష్మీ (50) అనే మహిళ, మందుగుండు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు అది ఫైర్ (పేలుడు) అవ్వడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రురాలైన లక్ష్మీని చికిత్స నిమిత్తం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.ఈ సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ అక్రమ మందుగుండు తయారీపై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్నారు.మందుగుండు తయారీ కేంద్రాలపై నియంత్రణ, భద్రతా ప్రమాణాల విషయంలో అధికారులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని.... ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.



## విద్యార్థులకు ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన అందించాలి. ఎంఈఓ 2 జి. గేన్ను.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త (ప్రతినిధి)**

విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన అందించినప్పుడే విద్యార్థుల విద్యా భవిష్యత్తు మెరుగుపడుతుందని మండల విద్యాశాఖ అధికారి 2 జి. గేన్ను చెప్పారు. మండలంలోని కో ర్రాయి పంచాయితీ పరిధిలోనున్న సాయి నగర్ ఎంపీపీ స్కూల్, పెదాంజోడ జిపిఎస్ స్కూల్, చినాంజోడ ఎంపీపీ స్కూల్ లను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు పై ఆయన పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా విద్యార్థుల నుండి అడిగి తెలుసుకుని పలు సబ్జెక్టులపై ఎంఈఓ బోధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించే విద్యాబోధనలు విద్యార్థులు శ్రద్ధగా విని అర్థం కాకపోతే మరల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని క్రమశిక్షణతో చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు అధిరోహించగలమని విద్యార్థులకు ఎంఈఓ చెప్పారు. చదువుతోపాటు మంచి క్రీడలపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు. అదేవిధంగా ఉపాధ్యాయులు అందించే విద్య బోధనలను చక్కగా విని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాలల రికార్డులను ఆయన పరిశీలించారు.




## ట్రావెల్ బస్సు ప్రమాద ఘటన తనను తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

**వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,**

**మార్కాపురం అక్టోబర్ 24**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**



కర్నూలు జిల్లా చిన్న టేకూరు గ్రామ సమీపంలో జరిగిన బస్సు అగ్నిప్రమాదం చాలా దురదృష్టకరమని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గౌస్ మోహిద్దీన్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాననివారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు చనిపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షలు రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వైఎస్ఆర్ సీపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

# కామారెడ్డి జిల్లా నూతన సిపిఓ గా రఘునందన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిఫై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు..



## ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మద్యం తాగి వాహనాలు నడపొద్దని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పలు వాహనాలను నిలిపి తనిఖీచేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన పదిమందిపై చలాన్లు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ, ప్రజలు సరక్షిత ప్రయాణాన్ని ఆశ్రయించాలని అనవసరంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. డ్రంక్అండ్ డ్రైవ్ లో పట్టుబడితే అనవసరంగా కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, వాహనాలు కూడా సీజ్ అవుతాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో శిక్ష మరియు జరిమానా కూడా విధించాల్సివస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పట్టణంలో విరివిగా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**



కార్తీక మాసం సందర్భంగా టీ జి ఎస్ ఆర్ టి సి కుషాయిగూడ డిపో నుంచి అతి తక్కువ ధరలో పెళ్లిళ్లకు శుభకార్యములకు పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సులు అద్దెకు ఇవ్వబడునని డిపో మేనేజర్ వి.వేణుగోపాల్ ప్రకటనలో తెలిపారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంచారామాలు, శ్రీశైలము, వేములవాడ, అరుణాచలం, కొమరవెల్లి మల్లన్న వాటి పుణ్యక్షేత్రాలకు మరియు భక్తులు కోరుకున్న యాత్రలకు బస్సులు ఇవ్వబడునని తెలిపారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా కీసర గుట్టకు ఈసీఐఎల్ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# దీపావళి శుక్ల స్నానం చేస్తున్న చిన్నారులు, గిరిజన సంప్రదాయని గౌరవించి చినరులను అశ్వీర దిస్తున్న, సర్పంచ్ పాండురంగస్వామి

**ముంచింగి పుట్టు**

**నీలగిరి వార్త ప్రతినిధి :**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలం దారేలా పంచాయతీ కేంద్రంలో దీపావళి శుక్ల స్నానాలను దారెల గ్రామంలో పెద్దలు చిన్నారులను శుక్ల స్నానం ఘనంగా చేయించారు ప్రతి సంవత్సరం సాంప్రదాయం బద్ధంగా చిన్నారులను శుక్ల స్నానాలను గ్రామ పెద్దలు చేస్తుండడంతో పంచాయితీలో ఉన్న చిన్నారులు అందర్నీ తీసుకుని వెళ్లి శుక్ల స్నానాలు చేయిస్తూ ఉంటారు శుక్ల స్నానాలు వల్ల చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని వాణి ఫంక్షన్ కి ముందు శుక్ల స్నానాలు జరపడం ఒక ఆచారం, అలాగే పెద్దల స్నానం కూడా ఒక ఆచార సాంప్రదాయ బద్ధంగా జరుగుతుంది పెద్దల స్నానానికి పంచాయితీలో ఉన్న ప్రతి ఒక్కరూ హాజరవ్వడమే కాకుండా చిన్నారులను తీసుకొని పెద్దల స్నానం చేస్తూ ఉండగా చిన్నారులు కూడా స్నానం చేయించడం ఒక సాంప్రదాయం ఒక ఆనవాయితీగా ప్రతి సంవత్సరం పెద్దల స్నానానికి ప్రతి ఒక్కరు హాజరై స్నానాలు చేయటం ఒక ఆచారాన్ని ప్రతి సంవత్సరం దారెల పంచాయతీ కేంద్రంలో పెద్దలు నిర్ణయాలతో ఈ కార్యక్రమాలు జరుగుతుంటాయి అయితే స్నానానికి అనంతరం కట్టుకున్న మొలతాడును కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు తెంపుకోవడం ఇక్కడ ఓ ఆచారం ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ పూర్వపు గిరిజన సాంప్రదాయ ఆచారాలను గ్రామంలో తూచ తప్పకుండా పాటించటం చాలా సంతోషకరమని ఈ ఆచర సాంప్రదాయాలను చూడ్డానికి ఆచారాలను గౌరవిస్తూ పంచాయతీలో ఉన్న ప్రజలందరూ వచ్చి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆచారాలను పాటిస్తూ ఉంటారని మన సాంప్రదాయాలు కాపాడుకోవటం మన అందరి బాధ్యత అని పెద్దల స్నానానికి అలాగే శుక్లా స్నానానికి వచ్చిన చిన్నారులను పంచాయతీ ప్రజలను అందర్నీ అభినందిస్తున్నానని ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగస్వామి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ పెద్దంధర్ అడికటీయ,ఈశ్వరరావు గ్రామ పెద్దలు చెట్టి, లైటర్, పంతులు,పాంగి మత్యారాజ్, గడుతుల, ఆనంద్రావు, గోపాల%శీ%, వార్డ్ మెంబర్ పాంగి మన్మధరావు, మోహన్ మాస్టర్, చెట్టి,భాస్కర్, చెండా తిరుపతి, సేసయ్య సమారెడ్డి కోటిబాబు,దేవరాజ్ కూడా బాబురావు బుజ్జి, దాన యువరాజ్ చెట్టి చేత్రపాత్రుడు చవిత్య దామోదరం




# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ సెక్రటరీగా ఎ బీమ్ రాజు

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 23) :**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా ఎ. బీమ్ రాజు ని బుధవారం నియమిస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ కృష్ణయ్య వారి కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు . రాష్ట్రంలోని బీసీల అందర్నీ ఐక్యపరచి బిసి ల అభివృద్ధి, హక్కుల కోసం పోరాడి అండగా నిలబడతానన్నారు. నా నియమానికి సహకరించిన బిసి సంఘం యువజన విభాగం నాయకులు నీలం అంజి,,మరియు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



# కడప నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ...

**కర్నూల్ లో జరిగిన బస్సు దుర్ఘటనపై రెండు నిమిషాలు మౌనం పాటించిన నాయకులు....**

**మార్కాపురం అక్టోబర్ 24**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**

ఈరోజు కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం గారి క్యాంప్ కార్యాలయం నందు ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ మరియు పోస్టర్ ఆవిష్కరణ మరియు విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్ బి అంజాద్ భాష గారు, ఇన్చార్జి మేయర్ ముంతాజ్ బేగం గారు, ఎస్.ఇ. సి. సభ్యులు డాక్టర్ సోహెల్ అహ్మద్ గారు,లి కడప నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను దూరం చేసే కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించడం జరిగింది. అక్టోబర్ 28వ తేదీన కడప నగరంలో జరగబోయే ర్యాలీ మరియు ఇప్పటికే నియోజకవర్గం లో ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యం తో విజయవంతం చేయాలని పిలుపునిచ్చాం. అక్టోబర్ 28న ఉదయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, రాష్ట్ర బీసీ కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి త్యాగరాజు, రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి సందీప్ రెడ్డి,కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, జమాల్ వలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షఫీ ఉల్లా, రాష్ట్ర యువజన కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, మండల జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాగ మల్లారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షిండే రవి, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర,నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంచుపాటి బాబు, ఐటి విభాగం అధ్యక్షుడు నందలూరు ఫయాజ్,ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్,నగర ఉపాధ్యక్షుడు అమరేశ్వర్ రెడ్డి, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# టీ స్టాల్ మాస్టర్ కి రావాల్సిన వేతనం ఇప్పించిన

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మణికొండ ఏరియా అల్కాపురి కాలనీలో"టీ స్టాల్" లో దినేష్ షేక్స్ హబ్ టీ స్టాల్ మాస్టర్ దినేష్ ఒక సంవత్సరం నుంచి ఓనర్ నాయుడు దగ్గర టీ స్టాల్ లో పనిచేసేవారు, టీ స్టాల్ ఓనర్ నాయుడు రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా అతనికి ఇవ్వకుండా కారణం ఎలాంటి చెప్పకుండా టీ స్టాల్ నుంచి తీసివేయడం జరిగింది... ఓనర్ నాయుడుని ఎన్నిసార్లు రావాల్సిన వేతనం అడిగినా అతని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనిని వేతనం ఇవ్వకుండా పంపించేవారు, కార్మికులకు ఎవరైతే మనకు న్యాయం చేస్తారు అని తెలుసుకొని తెలిసిన మిత్రుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని వెంటనే అతని కార్యాలయం వద్దకు వెళ్లి అతనికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు, వెంటనే స్పందించిన రవి హుటాహుటిన టీ స్టాల్ ఓనర్ నాయుడు దగ్గరికి వెళ్లి దినేష్ కి రావలసిన ఫిబ్రవరి, మార్చ్ రెండు నెలల వేతనం మొత్తం 30 వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి వెంటనే వారికి అందజేశారు.



# ప్రతీ నాయకుడు, కార్యకర్త మరింత మెరుగ్గా క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలి

**క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి.రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈరోజు 103 – బోరబండ డివిజన్ లోని బిఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లతో నిర్వహించిన సమావేశానికి బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు హాజరై ఎన్నికల ప్రచార తీరును పరిశీలించి, గెలుపే లక్ష్యంగా చేపట్టవలసిన ప్రచార తీరును బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నాయకుడు, కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాలలోని ఓటరును క్షేత్రస్థాయిలో కలిసి గత పదకొండేళ్లలో మాగంటి గోపీనాథ్ గారు చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలను, మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డును చూపించి హామీల అమలుపై నిలదీసేలా ప్రతీ ఇంటికి బాకీ కార్డులు అందేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సి ఐ టి యు మల్కాజ్గిరి మండలం కమిటీ ఎన్నిక

**- కామ్రేడ్ గుంటి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది**

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

కృపసాగర్ ప్రసంగిస్తూ,గతం లో సిఐటియు అనేక రంగాల్లోకి విసరించి పనిచేస్తూ,వస్తున్నది.మున్సిపల్ , ఆశా,అంగన్వాడీ, మధ్యన్న భోజన, స్నేహ ఇంటి పనివారాల, భవన్ నిర్మాణ, స్టోన్ లయింగ్, ఆటో ట్రాలీ,పెయింటర్,సెంట్రింగ్, ఇలా అన్ని రంగాల కార్మికుల కోసం,వీరి కూలీ రేట్ల మరియు జీతాల పెంపు కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తున్నది అని కొనియాడారు.ప్రమాదాలకు అయిన కార్మికులకు భారీగా నష్ట పరిహారం ఇప్పించడం జరిగింది. అసంగటి త కార్మికులకు, చట్టాలు వర్తింప చేయాలని,కార్మికులుగా గుర్తించాలని,డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లను డిమాండ్ చేశారు.కామ్రేడ్ రవిగారి నాయకత్వంలో మల్కాజిగిరి లోని యునైటెడ్ స్పిరిట్స్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేయడం జరిగింది.భవిష్యత్తులో కార్మికుల పక్షాన మీ అందరి సహకారంతో మరింత బలంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్ కంఠమణి రామకిషోర్ సౌజన్యంతో వారి బంధువుల ఆర్థిక సహాయంతో ఆశ్రయ ఫౌండేషన్కు 20 వేల రూపాయల విలువ కలిగిన వాటర్ డిస్పెన్సర్, మిక్సీ, 5 కుర్చీలు, జ్యూస్ మిక్సర్ బహుకరించారు. దంతులూరి లీలావతి కుమార్తెలు దంతులూరి నవ్య, దంతులూరి దీపిక అనువారు వీటిని బహుకరించారు. సేవా భావం కలిగిన కుటుంబం ఆశ్రయ ఫౌండేషన్కు అవసరమైన సామగ్రిని అందించడం పట్ల కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యనమదల వెంకట సుబ్రహ్మణ్యం, లైన్ కంఠమణి రామకిషోర్, ఉప్పులూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# త్రిపురాంతక బాల సుందరి దేవి అమ్మవారిని దర్శించుకున్న

**రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి.**

**మార్కాపురం అక్టోబర్ 24 నీలగిరి వార్త ప్రతినిధి.**



మార్కాపురం త్రిపురాంతకం.పవిత్ర కార్తీక మాసం సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు.స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆలయానికి చేరుకున్న డాక్టర్ ఏలూరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు.అనంతరం డాక్టర్ ఏలూరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కె.పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున రావు, బిజెవైఎమ్ ఐటీ విభాగం రాష్ట్ర కన్వీనర్ జివి రెడ్డి, బిజెవైఎమ్ మండల అధ్యక్షులు బత్తుల పాలంకయ్య, త్రిపురాంతకం పట్టణ అధ్యక్షులు అన్నా గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల కు అండగా...

# ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 24:**

పేదింటి విద్యార్థుల చదువులకు ఆర్థిక పరిస్థితి అడ్డు కాకూడదనే ఎ సేవా భావమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ సూచన మేరకు... సంస్థ డైరెక్టర్ అశోక్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంబిబిఎస్ చదువుకునే పేద విద్యార్థులకు శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరిలో చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర మధు శ్రీ, మరిగూడ మండల కేంద్రంలో ఈద గిరి, కొండమల్లేపల్లి మండలం ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల తేజశ్రీ,కి ఒక్కొక్కరికి 50 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఓకే కుటుంబానికి చెందిన తేజశ్రీ, ప్రవళిక ర్యాంకులు సాధించి నందుకు ఫౌండేషన్ తరపున డైరెక్టర్ అశోక్ అభినందనలు తెలిపారు..పై చదువులకు అయ్యే ఖర్చుకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ర్యాంకులు సాధించిన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఆటంకం రాకుండా చూడడానికి ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వీరి వెంట ఫౌండేషన్ సభ్యులు



గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# ఎకరానికి పంట నష్టం 30 వేలు ఇవ్వాలి

అకాల వర్షంతో పడిపోయిన పంటలను పరిశీలించిన రంగన్న

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/అక్టోబర్ 24**

ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పైమాజీ సీ.ఎం.కె.సి.ఆర్.మాటలు అర్థరహితం

నలుగురికి సహాయంచేసేవాళ్ళు ను రౌడీషీటర్ల గా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 24**



మునగాల:జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి బలహీన వర్గాలకు చెందిన నవీన్ యాదవ్, ను రౌడీ షీటర్ అని విమర్శించడాన్ని ఖండిస్తున్నానని బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, ఉన్నారు కెసిఆర్ కు బీసీలంతా రౌడీ షీటర్ లాగానే ఆవు పడతారని నవీన్ యాదవ్ కుటుంబం సీనియర్గా ఎన్నో సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయం చేస్తున్నరని వారు అక్కడ గెలుస్తారని అక్కసుతోనే లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు ఇలా నే వ్యాఖ్యలు చేస్తే కెసిఆర్ కు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని రామకృష్ణ యాదవ్ అన్నారు ఎవరెన్ని విమర్శలు చేసిన నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అవుతారని అన్నారు.

## సీసీఐ కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సీసీఐ కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలోని కాటన్ మిల్లులో (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.
సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది ఖాసీం, మధు(రాజు), కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## నరసింహపురంశ్రీ కోదండరామస్వామికళ్యాణ మహెూత్సవ కార్తీక పౌర్ణమివేడుకల కరపత్రాల ఆవిష్కరణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 24**

మునగాల: మండలపరిధిలోని నరసింహాపురం గ్రామంలో స్వయంభుశ్రీ కోదండ రామస్వామి కళ్యాణమహెూత్సవం,కార్తీక పౌర్ణమి సందర్భముగా,కరపత్రాలనుఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది,అర్చకులు రామయ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు. కమిటీవారు పుల్లూరి వెంకట నారాయణ, గుండు లక్ష్మి నారాయణ,బొమ్మ పెద్ద వెంకన్న, కుక్కడపు శ్రీను, కొమ్ము వెంకన్న,కారంగుల శ్రీను. అల్లి చిన రామయ్య,విరబోయిన వెంకన్న,రంగా, చిన్న, చెరుపల్లి సత్యం,భారీ రామయ్య, షేక్ అజ్జి, సోడా రామయ్య,భారీ లక్షమయ్య ,పిచ్చయ్య, అంజయ్య, లింగయ్య, భారీ బొబ్బయ్య,గిరి, దేవాలయకమిటీ చైర్మన్ గుండు మధుసూదన్ రావు, ధర్మకర్తలు కుక్కడపు రామకోటయ్య,బాణాల శ్రీను, చారి,బొమ్మ నాగేశ్వరరావు, సంద్ర రోజా లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- మునగాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 24**

మునగాల:రాష్ట్రమంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ పట్టణం నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు రణబోతు వీరారెడ్డి,ఓప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే 150 ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. ఈ జాబ్ మేళాకి హాజరవుతున్నటువంటి నిరుద్యోగులకు ఉచిత భోజన మరియు బస్సు సౌకర్యం కల్పించడం ఉత్తమ్ దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 25న నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో ఉదయం 8 గంటలకు హుజూర్నగర్ పట్టణానికి చేరుకొని మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని కోరారు,ఈకార్యక్రమంలో, నర్సిరెడ్డి, రాంరెడ్డి,రంగారెడ్డి,ఇమాంవలి, రాంబాబు,రామారావు, తదితరులు పాల్గొని నిరుద్యోగులందరికీ మంచి ఉద్యోగస్థానం దొరకాలని ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో చరిత్రకారుడికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పూర్వ చరిత్రను ఫోటోలతో ఏఐ( కృత్తిమ మేద) ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటి డాక్యుమెంటరీ నిర్మించిన యూనుస్ ఫర్హాన్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ ఇడం రాములు మాట్లాడుతూ 100 సంవత్సరాల దేవరకొండ చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన యునుస్ ఫర్హాన్ ధన్యుడని తెలిపారు. దేవరకొండ ప్రాంత చరిత్ర వ్యవసాయం , గిరిజన సంస్కృతి, దేవరకొండ ఖిల్లా దుర్గం ,వైద్య సదుపాయాలు, రవాణా, రోడ్లు, బావులు తదితర అంశాలపై చిత్రీకరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, పగిడిమర్రి రఘురాములు, గాజుల రాజేష్ , చేరిపల్లి యల్లయ్య, పగిడిమర్రి శ్రీనివాసులు , రాజు, తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 24:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని ఎవరుఆపలేరని ఏకశిలాచలిదోన లక్ష్మీనరసింహస్వామిఆలయ కమిటీ చైర్మన్ వట్టికోటిరవి అన్నారు.

# చరిత్రకారుడికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పూర్వ చరిత్రను ఫోటోలతో ఏఐ( కృత్తిమ మేద) ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటి డాక్యుమెంటరీ నిర్మించిన యూనుస్ ఫర్హాన్ ను ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహన్ శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ మాట్లాడుతూ సాహసోపేతంగా ఆయన ఇంతటి చరిత్రను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. దేవరకొండ ప్రాంత చరిత్ర ఒంటరిగా ప్రయాణం చేస్తూ దేవరకొండ ప్రాంతాన్ని ప్రపంచవ్యాప్తం చేయడం తద్వారా డాక్యుమెంటరీ నిర్వహించడం భారత దేశంలోనే మొదటి డాక్యుమెంటరీగా గుర్తింపు పొందడం పట్ల ఆయన కటోర దీక్షను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహన్, లియాఫీ నాయకులు గాజుల రాజేష్, రాములు, శంకరయ్య, లక్ష్మయ్య, ఫాహీమ్,తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయస్థాయి పోటీలలో ఎన్నిక కావడం పట్ల దేవరకొండ ఆర్కే సేవ ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా విద్యార్థిని సన్మానించారు.ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ -14 బాలికల విభాగంలో దేవరకొండ నుండి కబడ్డీ మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో పఠాన్ చెరువు లో జరిగిన కబడ్డీ పోటీలకు వెళ్లిన క్రీడాకారులలో జాతీయ స్థాయి లో రాష్టం నుండి ఇద్దరు ఎంపిక అవడం అందులో మన దేవరకొండ నుండి వి.ఉదీపాన ఎంపిక అవ్వడం మనకు ఎంతో గర్వ కారణం అని ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ కొనియాడారు. ఈ సందర్భంగా త్వరలో గుజరాత్ లో జరిగే పోటీలకు మా వంతు సహాయం చేస్తారని చెప్పారు. కోచ్ చరణ్ వారి పట్ల శ్రద్ధ,వారిలో నైపుణ్యం పెంపోంధించి జాతీయ స్థాయి లో ఎంపిక అయ్యేలా ప్రోత్సహించిన తీరు అభినందనియం అని సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్ తెలిపారు. అనంతరం వారిని ఫౌండేషన్ సభ్యులు సన్మానం చేసి జ్ఞాపికను ప్రదానం చేసారు. కోచ్ చరణ్ మాట్లాడుతూ వారికీ సహకరించిన ధన్యవాదములు తెలుపుతూ జాతీయ స్థాయి లో ఎంపికైన ఉదీపాన కు చేయూత, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, జనరల్ సెక్రటరీ పొట్ల విజయ్ కుమార్, మాస్టర్ జగన్,శరత్, గుండాల వెంకట్ యాదవ్,కొండ ప్రేమ్ కుమార్, టీ. ప్రతాప్,ఆకాష్,జగన్, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక భరోసా అందించిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

**నీదగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన అందుగుల సైదమ్మ వెంకటయ్య దంపతుల కుమార్తెలు తేజశ్రీ మరియు ప్రవళిక ఎంబిబిఎస్ లో ర్యాంకులు సాధించి ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఆటంకం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్పందించి నేడు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, చేతులమీదుగా 50,000 యాభై వేల రూపాయలు వారి యొక్క పై చదువులకై ఆర్థిక సహాయంగా అందించారు. మునుముందు ఆమె ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చారు. తేజశ్రీ ప్రవళిక తమ చదువుకై ఆర్థిక సహాయం చేసిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు కిరణ్, మహేష్ గౌడ్, నరేష్, సైదులు, లింగస్వామి, గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిల్కమర్రి స్టేజి శివ గణేష్ కాటన్ మిల్లు వద్ద సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్నిఅధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువ ఉండి, చెత్తాచెదారం లేని నాణ్యతగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.8110 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాయిని జమున మాధవరెడ్డి, వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య,పిఏసిఎస్ చైర్మన్ దుదిపాల వేణుధర్ రెడ్డి,పిఏపల్లి మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరు యుగేంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రేఖ శ్రీధర్ రెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ లు సుధాకర్,వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రవీంద్ర రెడ్డీ, సీసీఐ అధికారులు అవినాష్,కిరణ్, కాటన్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాకు విధులు కేటాయించిన గ్రామ పాలన అధికారులు పంచాయతీ సెక్రెటరీ వారికి కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 24**

మునగాల:మెగా జాబ్ మేళాకు విధులు కేటాయించిన గ్రామపాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు వారికి కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా, సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ టౌన్ హాల్ లో రేపు, ఎల్లుండి 2 రోజులు జరిగే మెగా జాబ్ మేళా సందర్భంగా విధులు కేటాయించిన గ్రామపాలన అధికారులు, పంచాయతీ సెక్రెట రీలను ఉద్దేశించి మాట్లాడుతూ, విధులు కేటాయించిన ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతగా విధులు నిర్వహించాలని ,ప్రభుత్వ నోడల్ అధికారులుగా తమకు కేటాయించిన రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ స్టాల్స్ వద్ద అభ్య ర్థులకు సంబంధించిన అప్లికేషన్స్ అందజే యాలని, ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థి పేరు, సెల్ నెంబర్ నమోదు చేసుకోవాలని, వారి అర్హతను బట్టి వారిని ఆయా కంపెనీల స్టాల్స్ వద్దకు పంపించాలని, కంపెనీవారు వారి అర్హతను బట్టి జాబ్ ఇస్తారని, జాబ్ వచ్చిన వారి పేరును, రాని వారి పేరును నమోదు చేసుకోవాలని చెప్పారు.జాబ్ మేళలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే ఈ జాబ్ మేళా ఉద్దేశమని, అందుకుగాను కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి జాబ్ మేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈకార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ తదితరులుపాల్గొన్నారు.



# దేవరకొండ నుండి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సు

**దేవరకొండ నీలగిరి వార్త**



కార్తీక మాసం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ లోని పంచారామ క్షేత్రాలకు దేవరకొండ డిపో నుండి ప్రత్యేక డీలక్స్ బస్సులు నడిపిస్తున్నట్లు ఇన్చార్జి డిపో మేనేజర్ పడాల సైదులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అమరావతి(అమరలింగేశ్వర స్వామి దేవాలయం), భీమవరం(సోమేశ్వర స్వామి దేవాలయం), పాలకొల్లు( క్షీర లింగేశ్వర స్వామి దేవాలయం), ద్రాక్షారామం( భీమేశ్వర స్వామి దేవాలయం), సామర్లకోట( భీమలింగేశ్వర స్వామి దేవాలయం) లను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం ప్రత్యేకంగా కల్పించడం జరిగిందన్నారు. పెద్దలకు రూ.2200, పిల్లలకు రూ.1400 చార్జీలు వర్తిస్తాయని తెలిపారు. ఈనెల 26, నవంబర్ 2, 9, 16 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచిస బస్ స్టేషన్ నుంచి బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలను దర్శించి పరమ శివుని ఆశీస్సులు పొందాలని కోరారు. మరియు తెలంగాణలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు కూడా ప్రత్యేకంగా భక్తుల కోరిక మేరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. బుకింగ్ కోసం 9949026631 9848847419 9666599890 9441340163 నంబర్ లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# వెల్లుట్ల, అన్నసాగర్ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల ప్రారంభం

## - ఎమ్మెల్యే మదన్ మోహన్ .

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ వెల్లుట్ల మరియు అన్నసాగర్ గ్రామాలలో ప్రతీ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ఈ ఆరోగ్య కేంద్రాలు ముఖ్య భూమిక పోషిస్తా యని తెలిపారు. ప్రజలు ఈ సదుపా యాలను సమర్థంగా వినియోగిం చుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.తరువాత వైద్యులతో మాట్లా డుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో, ఏఎన్ఎం, మండల పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గురు ప్రతాప్, ఎక్స్ ఎంపీటీసీ రమాదేవి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇరుపాజీ రామా గౌడ్, మరియు అన్న సగ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏం. గంగారెడ్డి , మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఏ నాయకుడు వచ్చినా అన్నా సాగర్ కి వరదల సమస్య పట్టించుకోలేదని



ఇప్పుడు డైనమిక్ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో బిర్జ్ హైటు లేపడం ద్వారా అన్న సాగర్ కు శాశ్వత పరిష్కారం చేస్తాడని ఆశిస్తున్నామని తెలియజేశాడు. ఆ తర్వాత గురు ప్రతాప్ మాట్లాడుతూ అన్న సాగర్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు . ఈ సందర్భంగా శాసన సభ్యులు మదన్మోహన్ రామ గౌడ్ గురు ప్రతాప్ లేవనెత్తిన అంశాల పైన తప్ప కుండా పరిష్కరిస్తానని తెలియజేశారు

# ఇంటర్మీడియట్ ఫీజులను ఆంధ్రప్రదేశ్ లా ప్రభుత్వమే నిర్ణయించాలి..

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లను డిగ్రీ దోస్త్ తరహా ఆన్లైన్ అడ్మిషన్లు నిర్వహించాలి.

## కేశి పెద్ది శ్రీధర్ రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం..

**కరీంనగర్ ప్రతినిధినీలగిరి వార్త:**

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ ఫీజులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించాలని అదేవిధంగా అడ్మిషన్లను 2026 -27 సంవత్సరం నుండి ఆన్లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్లను చేసే ప్రక్రియ లా చేయాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఫీజుల నియంత్రణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 54 ద్వారా గ్రామపంచాయతీలో ఎంపీసీ బైపీసీ విద్యార్థులకు 15000 సిఈసి విద్యార్థులకు 12 వేల రూపాయలు అలాగే మునిసిపాలిటీలకు ఎంపీసీ బైపీసీ కి 17500 సిఇసి ఎం ఈ సి లకు 15000 రూపాయలు మున్సిపల్ కార్పొరేషన్ లకు ఎంపీసీ కి 20000 సిఈసికి 18,000లనుయూ నిర్ణయించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా ఇలా ఫీజులను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం తెలంగాణ పరిధిలో గల కళాశాలకు గత 20 సంవత్సరాల క్రితం ట్యూషన్ ఫీజులను రెండు వేల వరకు మాత్రమే నిర్ణయించడం జరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం ఫీజులు నిర్ణయించలేదు దీనిని ఆసరా తీసుకొని ఇంటర్మీడియట్ కళాశాలలు లక్షలాది రూపాయలు ఫీజులను విద్యార్థుల నుండి తీసుకుంటుంది తల్లిదండ్రులను పిప్పి చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే ఫీజులను నిర్ణయించి అదే ఫీజులను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో డిగ్రీ ఫీజులను ఇంజనీరింగ్ ఫీజులను ఇతర వృత్తి విద్యా కోర్సుల ఫీజులను ప్రభుత్వం ఎప్పటి కప్పుడు నిర్ణయించుతుంది. కానీ ఇంటర్మీ డియట్ ఫీజులను యజమానులకు విడిచి పెట్టింది దీనిని ఆసరా తీసుకొని ఒక్కొక్క విద్యార్థి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఏమి చేయడం లేదు అడ్మిషన్ ప్రక్రియ కూడా 2026 27 సంబంధించిన అడ్మిషన్లను చాలా కార్పొరేట్ కళాశాలలు ఇప్పటికే వేలాది అడ్మిషన్లను తీసుకున్నారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు తెలిసినా కూడా ఏమి పట్టించుకోవడం లేదు ఈ అడ్మిషన్ల ప్రక్రియను కూడా డిగ్రీ అడ్మిషన్ల తరహాలా ఆన్లైన్లో అడ్మిషన్ ప్రక్రియను ఏర్పాటు చేయాలని దీనివల్ల పేద



విద్యార్థులకు న్యాయం జరుగుతుంది ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజులు నిర్ణయించి ఇంటర్మీడియట్ యజమాన్యాలు దోపిడిని అరికట్టాలని కోరుతున్నాం.

# కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతి లోకి చంటి శ్రీనివాస్‌లి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి లో చేరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు జాగృతి కండువా కప్పి ఆహ్వానం పలికారు.తెలంగాణ ఉద్యమంతో పుట్టుకొచ్చిన జాగృతి సంస్థ సామాజిక, సాంస్కృతిక రంగాల్లో చేపట్టే కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని చంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి, యువతలో స్ఫూర్తి, విద్యా ప్రోత్సాహం కోసం జాగృతి చేస్తున్న సేవలకు తాను తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.కవిత మాట్లాడుతూ జాగృతి లోకి వచ్చిన ప్రతి కార్యకర్త తెలంగాణ ఆత్మగౌరవ చరిత్రలో కొత్త అధ్యాయం రాస్తారని, చంటి శ్రీనివాస్ చేరికతో జాగృతికి మరింత బలం చేకూరిందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ తో సమావేశమైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజాప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్ళను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.



# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు వరల్డ్ పోలియో డే ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవితేజ , గెస్ట్ ఆఫ్ హానర్ గా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, స్పెషల్ గెస్ట్ గా రోటరీ రీజనల్ ఫెసిలిటేటర్ రంజిత్ సింగ్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అతిధులు మాట్లా డుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకి పోలియో టీకాలు వేయించాలని ఈ పోలియో వల్ల చిన్నపిల్లలకి ఎన్నో ప్రమాదాలు వాటిల్లుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 24 వరల్డ్ పోలియో డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో వి ఆర్ కె కాలేజ్ విద్యార్థులతో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ పోలియో వ్యాధి నిర్మూలించడంలో రోటరీ పాత్ర ఎంతో ఉందని 2014లో భారతదేశ పోలియో రహిత దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. కావున ప్రజలంతా ఈ పోలియో గురించి అవగాహన పెంచుకొని చిన్నపిల్లలని సంరక్షించాలని పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పోలియోపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది. దానిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, రంజిత్ సింగ్, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ శంకర్, ట్రెజరర్ రమణ, మరియు రొటేరియన్స్ సత్యం, రాజనర్సింహారెడ్డి, సుధాకర్, కాశినాథం, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి భరితం రహదారి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం ముందు ఇరువైపులా నాటిన మొక్కలు ప్రకృతి శోభయానంగా విరజల్లుతున్నాయి. రోడ్లపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ ప్రభుత్వం ఎప్పుడో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి చల్లటి నీడతోపాటు ఈ దారి గుండా వెళుతున్న వాహనదారులకు చక్కటి ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. ఎండాకాలంలో చల్లని నీడనిస్తూ ఎంతోమందికి సేద తీరుతున్న ఈ దృశ్యం దేవరకొండ పట్టణంలో చూపరులను ఆకట్టుకుంటుంది.



# కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో ముదిగొండ యువకుడి మృతి

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో 19 మంది మృతి.

**ముదిగొండ, అక్టోబర్ 24, నీలగిరి వార్త.**

హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా పరిధిలో భయానక రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో బస్సు పూర్తిగా మంటల్లో చిక్కుకుంది.ప్రమాద సమయంలో అత్యవసర ద్వారం ద్వారా 21 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడగా, మరో 19 మంది దుర్మరణం పాలయ్యారు. మృతి చెందిన వారిలో ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన చిత్తూరి మేఘనాథ్ (25) కూడా ఉన్నారు.మేఘనాథ్ కుటుంబం ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తోంది. ఆయన బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఉద్యోగ నిమిత్తం బెంగళూరు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ఈ వార్త తెలిసి మేఘనాథ్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో కూడా శోకసంద్రం నెలకొంది.గ్రామ ప్రజలు ఆయన మరణాన్ని తీరని లోటుగా పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్నారు.ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# ప్రజల కల నెరవేరక ముందే నిలిచిన ఆసుపత్రి నిర్మాణం

ముదిగొండలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు నిలిచిపోవడంతో ప్రజల్లో ఆందోళన.

**ముదిగొండ, అక్టోబర్ 24, నీలగిరి వార్త ప్రత్యేక కథనం.**





ముదిగొండ మండల కేంద్రంలో రూ.23 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూసిన ఆసుపత్రి నిర్మాణం నిలిచిపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు.కొద్ది నెలల క్రితం ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి పనులు ప్రారంభ దశలో వేగంగా సాగినా, ఇప్పుడు పూర్తిగా నిలిచిపోయాయి. నిర్మాణ స్థలంలో వర్షపు నీళ్లు నిలిచిపోయి, సిమెంట్, ఐరన్, తట్ట బుట్ట వంటి సామగ్రి దెబ్బతింటూ వృథా అవుతోంది.కాంట్రాక్టర్ సైట్‌ను వదిలిపెట్టడంతో పనులు నిలిచిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. సూపర్వైజర్‌ను ప్రశ్నించగా "డిపార్ట్మెంట్ వారు పనులు ఆపమని చెప్పారు" అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం.ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులను అడిగితే "త్వరలో పనులు మళ్లీ ప్రారంభిస్తాము" అని వారు తెలిపారు. అయితే ఇన్ని రోజులుగా పనులు ఎందుకు నిలిచిపోయాయన్న విషయంపై అధికారికంగా ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలు అనుమానిస్తున్న అంశాల్లో టెండర్ మార్పులు, నిధుల విడుదలలో ఆలస్యం, కాంట్రాక్టర్ సమస్యలు వంటి కారణాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.మండల ప్రజలు జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకొని ఆసుపత్రి పనులు వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. త్వరలో పనులు ప్రారంభించకపోతే అఖిలపక్ష నాయకత్వంలో పీహెచ్సీ ఎదుట ఆందోళన చేపడతామని ప్రజా సంఘాలు హెచ్చరించాయి.ప్రభుత్వం తక్షణం స్పందించి పనులు పూర్తి చేస్తే మాత్రమే ప్రజల కల నెరవేరుతుందని ముదిగొండ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎడవల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతులు మీదుగా రూ.4.75 కోట్లు మంజూరు.

**ముదిగొండ, అక్టోబర్ 24, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామంలోని ప్రాచీన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శుక్రవారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది.ఇటీవల దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం, ఆలయ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రూ.4 కోట్ల 75 లక్షల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాన్ని మరింత భవ్యంగా, ఆధునిక సదుపాయాలతో పునర్నిర్మాణం చేయాలని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన అంకురార్పణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈసీ, బి బ్లాక్ అధ్యక్షుడు కందిమల్ల వీరబాబు, మొదటి జోన్ ఇంచార్జ్ భూక్య ధర్మానాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రాంబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతగాని కాశయ్య, గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.పూజలు, వేదమంత్రాల నడుమ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ జరిపి, అనంతరం పాత ఆలయ కూల్చివేత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ు "రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఈ నిధులతో ఎడవల్లి ఆలయాన్ని భవ్యతతో తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.గ్రామ ప్రజలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరితగతిన ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుకున్నారు.



# గోరక్షకుడిపై కాల్పులు జరిపిన నిందితుడు ఇబ్రహీంను కఠినంగా శిక్షించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద కి గో రక్షణ గోమాంస నిషేధ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించబడింది.అక్టోబర్ 22, 2025 నాడు మెడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను ప్రశాంత్ పై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావాలపై దాడిగా పరిగణిస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు, అక్రమ మాంసం రవాణా మాఫియా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్థులను కాపాడు తోంది.గోరక్షకుడిపై కాల్పులు చేసిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసినా ప్రభుత్వం మౌనం వహిస్తోంది. ఇది ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహబంధానికి నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం గుండాలను ఎలా ప్రోత్సహిస్తుందో, గోరక్షకులపై హింసకు ఎలా వంతపాడుతుందో అనేదానికి నిదర్శ నాలు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ రంగం, సాధారణ ప్రజలు అందరూ బెదిరింపులకు గురవుతున్నారు. ఎంఐఎం గుండాలకు లైసెన్స్ ఇచ్చిన పాలన– తెలంగాణను గన్ కల్చర్ రాజ్య ంగా మార్చింది. చట్టాన్ని కాపా డాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్థులను కాపాడు తోంది.ఈ క్రింది బీజేపీ డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని మీ ద్వారా కోరుతున్నాం. గోరక్షకుడిపై కాల్పులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. దౌర్జన్యాలకు



పాల్పడుతున్న ఎంఐఎం గుం పులపై కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర వ్యాప్తంగా గోవులను అక్రమంగా తరలించే మాఫియాపై ప్రత్యేక దళం ఏర్పాటు చేయాలి.లి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి విన్నవించుకోగా కలెక్టర్ గారు రాబోయే రోజుల్లో ఇటువంటి అక్రమ చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వమని మేము హామీ ఇస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, దువ్వ నవీన్, వంచనగిరి రాజ్ కుమార్, జెట్లింగ్ శివప్రసాద్ మరియు నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలో ఏజెన్సీ గీత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాలపల్లి రేణుక –ఎల్లమ్మ ఆలయం ఆవరణలో శుక్రవారం మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీ గీత కార్మికులకు తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన, చనిపోయిన ప్రభుత్వం ఎలాంటి సహాయం అందించడం లేదన్నారు.గీత కార్మికులకు ఆబకారి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ గీత కార్మికులకు అటు బీసీ కార్పొరేషన్ ఇటు ఎక్సయిజ్ శాఖ నుండి పింఛన్, నష్ట పరిహారం అందించడం లేదన్నారు.గీత కార్మికులకు గత రెండేళ్లుగా తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన, తీవ్రంగా గాయపడిన వారికిచ్చే బీసీ కార్పొరేషన్, ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముత్యం నర్సింహులు గౌడ్, కొండాపురం బాలరాజు గౌడ్,శ్రీపతి లింగా గౌడ్, కేసరి ఆంజనేయులు గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్,సింగీతం నర్సాగౌడ్,పోశాల వెంకన్న గౌడ్, అమ్మిపూర్ రాజు గౌడ్,బత్తిని రాజ్ గణేష్ గౌడ్,అమరవేణి నిర్మల గౌడ్,బాలాగోని రేఖ గౌడ్,భాగ్యలక్ష్మి గౌడ్, సంగీత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






# టిబెటియన్ రెఫ్యూజీల ఉలెన్

స్వెటర్ దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ అశోక హోటల్ ఎదురుగా గల పాత మున్సిపాలిటీ గ్రౌండ్ ప్రాంతం లో ఏర్పాటు చేసిన టిబెటియన్ రెఫ్యూజీల ఉలెన్ స్వెటర్ దుకాణ స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి.అంతకుముందు బౌద్ధ మత గురువు దలైలామా చిత్రపటం వద్ద పుష్పాంజలి అర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ నాయకులు బిల్ల రమణారెడ్డి దుకాణదారులు తింజిన్ బూటి,నక్తా గోల్మా,తక్చ్, గోల్కర్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళలరావు డివిజన్‌లోని 206,207,208 బూత్ లలో నేడు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్తీ ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంగల్ రావు నగర్ ప్రాంతంలో రూ.3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశాము.మొత్తంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.150 కోట్లతో వివిధ రహదారులు,డ్రైనేజీ,విద్యుత్ నీటి సరఫరా వంటి ప్రజావసర సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి అని పేర్కొన్నారు.అలాగే ఆయన ప్రజలను ఉద్దేశించి.ప్రజల అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న యువ నాయకుడు నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలాన్నివ్వండి.చేతి గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి మద్దతివ్వండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన

వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో మూగ శ్రీనివాసు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని. వారికి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, సోల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ సుమ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ నూతన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సుమ . ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందచేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 40వ డివిజన్ అంగన్వాడి కేంద్రాల పనితీరును పరిశీలించిన

## - డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వం గర్భిణీ బాలింతలకు పిల్లలకు ఇచ్చే పోషక పదార్థాలను అంగన్వాడీ కేంద్రంలో ద్వారా ప్రతి ఒక్కరికి అందించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉన్నత అధికారులకు తెలియపరుస్తామని 40 డివిజన్ కార్పొరేటర్ అంగన్వాడి చైర్పర్సన్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం రోజున కరీమాబాద్ సెక్టార్ కామినిపెంట సెకండ్ అంగన్వాడి కేంద్రం 46 నెంబర్ గల దానిని సూపర్వైజర్ మాధవి తో కలిసి 40 వ డివిజన్ కార్పొరేటర్ చైర్ పర్సన్ మరుపల్ల రవి అంగన్వాడి పనితీరును అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ మరుపల్ల రవి అంగన్వాడి లెవెల్ మానిటరీ సపోర్ట్ కమిటీ( %ఖు శ్రీఎంఎ%) లో పాల్గొన్నారు ప్రభుత్వం ఇస్తున్న పోషక విలువ కలిగిన పదార్థాలైన గ్రుడ్లు పాలు అన్నం మురుకులు పల్లి పట్టీలు బాలామృతం సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు పిల్లలకు వైద్యాధికారులు ఆరోగ్య పరీక్షలు సరిగా నిర్వహిస్తున్నారా లేదా అని కూడా తెలుసుకున్నారు అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు అయిన వారు ఎవరైనా అంగన్వాడి ద్వారా పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఇవ్వనిచో నా దృష్టి గాని సూపర్వైజర్ దృష్టి గాని తీసుకురావాలని కోరి నారు సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ తక్కువ బరువు కలిగిన పిల్లలకు బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందని అట్టి బాలామృతం తీసుకున్న పిల్లలు బరువు పెరుగుతారన్నారు కార్పొరేటర్ చైర్ పర్సన్ మరుపల్ల రవి హాజరు పట్టికలను పరిశీలించినారు అంగన్వాడి లెవెల్ మానిటరీ సపోర్ట్ కమిటీలో అంగన్వాడి టీచర్ మనీమాల సభ్యులు రాణి దివ్య రోజా రాణి రవళి దీపిక తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# నగర రహదారుల సమాచార నమోదుకు అప్ రూపొందించండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## ఐసిసిసి కేంద్రం లో ఆకస్మికం గా పర్యటన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరం లోని రహదారుల సమాచార నమోదుకు అప్ రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి చెత్త వాహన కదలికల సమాచారాన్ని అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రం లో తెర ల పైన చెత్త తరలింపు వాహనాల కదలికలను ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న పనితీరు జిపిఎస్ ట్రాకింగ్ తో పాటు నగరం లోని పలు పార్కింగ్ ప్రాంతాల ను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐసిసిసి కేంద్రం ద్వారా వచ్చిన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో రివిల్ చేయాలని పోతన నగర్ సెకండ్ ట్రాన్స్ఫర్ ఫర్ స్టేషన్ కు వాహనాలు ఏ విధంగా వెళుతున్నాయి అని వాల్ వీడియో లలో పరిశీలించారు.ఐసిసిసి కేంద్ర సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ వారు చేయాల్సిన పని విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. నగరం లోని అన్ని ప్రాంతాలకు వెంటనే రూట్ మ్యాప్ ను ఆప్టిమైజేషన్ సమర్థవంతం గా చేసుకుని పెట్టాలని ఇందుకోసం ప్రత్యేకం గా అప్లికేషన్అప్ తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలని ఇందులో వాహనాల మరమ్మతులకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండాలని ఏ వాహనం ఎక్కడ ఆగిన వెంటనే అలర్ట్ హెచ్చరిక వచ్చే విధం గా ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఐ టి మేనేజర్ రమేష్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి డిజిటల్ ఇంజనీర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.



# పద్మావతి మహిళా కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం

## ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలి - ట్రాఫిక్ ఐపీ సుజాత డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు, మైనర్లు వాహనాలు నడపరాదు.ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో సుజాత సూచన.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌ను ఉపేక్షించకుండా పోలీసులకు రిపోర్ట్ చేయాలి.విద్యార్థులకు ఇన్‌స్పెక్టర్ సుజాత పిలుపు మహిళా రక్షణకు షీ టీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచన.ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమంలో 150 మంది విద్యార్థినిలు, పద్మావతి కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.





# యువతతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి: కూనంనేని

## సిపిఐలో చేరిన డివైఎస్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 24:**

యువకులతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన -సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మారిన పరిస్థితుల్లో యువత రాజకీయాల వైపు దృష్టిసారించాలని ఆయన కోరారు. డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు చింతల రమేష్ శుక్రవారం సిపిఎంకు, డివైఎఫ్ఐ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా సమక్షంలో సిపిఐలో చేరారు. కూనంనేని పార్టీ కండువ కప్పి పార్టీలోకి -ఆహ్వానించారు. రమేష్తో పాటు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన సిపిఎం శాఖ కార్యదర్శి జైపాల్, -సభ్యులు జ్యోతిబాస్, చంద్రమ్మ, మల్లెంపాటి రమేష్ సహా పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ విస్తరించాలన్నారు. ఆర్థిక అంతరాలు, పెరుగుతున్న మతోన్మాదం, హక్కుల హననం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కమ్యూనిస్టులను కోరుకుంటున్నారన్నారు. యువతతోనే సమాజ మార్పు సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి -సభ్యులు ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మధుపల్లి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎం. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవి గౌడ్స్ కేటాయించాలి

## తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ వర్కింగ్ గట్టు రమేష్ గౌడ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మం గౌడ ఆదేశానుసారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోశాల పద్మకి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు గౌడ సామాజిక వర్గానికి చెందిన పోశాల పద్మ కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలు నుండి కాంగ్రెస్ను బలోపేతం చేసుకుంటూ రెండుసార్లు మున్సిపల్ కార్పొరేటర్ గా ఓడిపోయిన చలించక మనోధైర్యం పట్టుదలతో ఉండి మూడోసారి కార్పొరేటర్ గా విజయం సాధించారు రాజకీయంలో ఎన్నో ఒడిదులు వచ్చిన ఎన్నో ఆటుపోటులు వచ్చినా ధైర్యంతో ముందుకు వెళ్లడమే ఆమెకు తెలుసు గౌడ సంఘం లో వరంగల్ జిల్లానుండి అధ్యక్షురాలుగా ఐదు సంవత్సరాల క్రితం పని చేశారు.వరంగల్ జిల్లాలో జనాభాలో గౌడ్ ల సంఖ్య చాలావరకు ఎక్కువ శాతం ఉన్నారు. కాబట్టి డీసీసీల పదవుల్లో చూసినట్లయితే పద్మశాలి వారు ప్రస్తుతం ఎమ్మెల్యేగా నగర మేయర్ పదవులను అనుభవిస్తున్నారు. గౌడ కులంలో ఏ పదవులు లేవు ఆ మాటకొస్తే మాకు కావాలి కాంగ్రెస్ పార్టీ వారు చిత్తశుద్ధి ఆలోచించి డిసిసి వరంగల్ అధ్యక్ష పదవి పోశాల పద్మ కి ఇవ్వాలని మా గౌడ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పోశాల రవికుమార్ గౌడ్, మొదె%శీ% యాదగిరి గౌడ్, చల్ల మల్ల సత్యనారాయణ గౌడ్, సంపత్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్,స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఆర్మూడ్ రిజర్వ్‌లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికెట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహాలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్ , అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్,



శ్రీనివాస్,ఏసీపీలు అనంతయ్య, సురేందర్, సత్యనారాయణ,నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి,ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్ రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ. వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డితో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో దీపావళి సంబరాల్లో పాల్గొన్న:

## బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ లోని ప్రొఫెసర్ జేకే నాయర్ ఈ సి ఈ ఆడిటోరియంలో లో ఎంతో ఉత్సాహంగా జరిగిన దీపావళి సంబరాల్లో వెలుగులు నింపిన సుందరమైన వేడుక .

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఈ ప్రత్యేక కార్యక్రమంలో మన ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకుడు,పైడి ఎల్లారెడ్డి పాల్గొనడం జరిగిందిఆయన హాజరుతో కార్యక్రమానికి మరింత శోభ చేకూరింది.ఆయనతో పాటు గౌరవనీయ . కిషన్ రెడ్డి , యూనియన్ మంత్రి (బొగ్గు%ఁ% గనుల), మరియు శ్రీ.వై.ఎల్.శ్రీనివాస్(వైస్ ఛాన్సలర్, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, ములుగు) ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, అతిథులతో కలిసి దీపాలు వెలిగించారు .ఈ వేడుకలో వివిధ దేశాల విద్యార్థులు, బోధకులు, మరియు సామాజిక ప్రతినిధులు పాల్గొని సౌభ్రాత్రం, ఐక్యత, ప్రేమ మరియు భారతీయ సంస్కృతి విలువలను ప్రతిబింబించారు.పైడి ఎల్లారెడ్డి సమాజ సేవా దృక్పథం, యువత పట్ల ప్రోత్సాహం మరియు ప్రజలతో మమకారం ఈ కార్యక్రమంలో అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.



# జిల్లాలో 49 మద్యం దుకాణాలకు మొత్తం దరఖాస్తులు1502

## - జిల్లా ఎక్సైజ్ సూపరెంటెంట్ హనుమంతరావు వెల్లడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



నూతన మద్యం పాలసి (2025-2027). నూతన మద్యం దుకాణాల లైసెన్సుదారుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ 23.10. 2025 తో ముగిసింది.కామారెడ్డి జిల్లాలో మొత్తం మద్యం దుకాణాలు-49. కామారెడ్డి జిల్లా మొత్తం దరఖాస్తులు-1502. స్టేషన్ ల వారీగా దరఖాస్తులు,కామారెడ్డి -15మద్యం దుకాణాలకు 467 దరఖాస్తులు.,దోమకొండ ౦08 మద్యం దుకాణాలకు 317 దరఖాస్తులు, ఎల్లారెడ్డి ౦07 మద్యం దుకాణాలకు 236దరఖాస్తులు, బాన్సువాడ ౦09 మద్యం దుకాణాలకు 249దరఖాస్తులు, బిచ్కుంద10మద్యం దుకాణాలకు 233దరఖాస్తులు వచ్చాయి.తేదీ 27 అక్టోబర్ 2025 ఉదయం 11.00 గంటలకు రేణుకా దేవి కళ్యాణ మండపం , సిరిసిల్ల రోడ్, కామారెడ్డి . నందు జిల్లా కలెక్టర్ కామారెడ్డి చే డ్రా పద్దతిలో లైసెన్సుదారుల ఎంపిక జరుగుతుంది. ఎంపిక కాబడిన లైసెన్సుదారులు అదే రోజు 1/6 వ వంతు లైసెన్స్ ఫీజు ను రేణుకా దేవి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన బ్యాంకు కౌంటర్ లో కట్టవలెను.దరఖాస్తుదారులకు ముఖ్య గమనిక తేదీ 27 అక్టోబర్ 2025 నాడు ఉదయం 9.30 గంటలకు తమ హాల్ టికెట్ తో రేణుకా దేవి కళ్యాణ మండపం చేరుకోవలెను. సెల్ఫోన్ లోపలికి అనుమతించబడదు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార బాధ్యతలు వరంగల్ తూర్పు నియోజకవర్గం కు చెందిన

## తెలంగాణ పిసిసి నెంబర్ మొహమ్మద్ అయూబ్ అప్పగింత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ALL INDIA CONGRESS COMMITTEE
MINORITY DEPARTMENT
H.M. SHAKEEL NAWAZ
PRESS RELEASE



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు ప్రచార బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని. దీనిలో భాగంగానే వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన తెలంగాణ పి. సి. సి మెంబర్ మొహమ్మద్ అయూబ్ ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్లో ప్రచార బాధ్యతలకై నియమించడం జరిగినది ఈ నియామకానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జ్ ప్రతాప్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు. నవీన్ యాదవ్ గెలుపుకై నేటి నుండి యూసుఫ్ గూడా డివిజన్లో ప్రచారంలో పాల్గొంటానని పార్టీ పెద్దలకు తెలిపానని అన్నారు.

# భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

## కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు

**వాషింగ్టన్,నీలగిరి వార్త:**

భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

# ఎన్డీఏ అంటే వికాసం... ఇండియా కూటమి వినాశనం

## బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు

**పాట్నా,నీలగిరి వార్త:**

బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నా యన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునా థ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు



ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# మంటలు గుర్తించి కిందకు దూకా

## ప్రాణాలతో బయటపడ్డ ఆకాశ్

**కర్నూలు,నీలగిరి వార్త:**

కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురి కావడంతో పలువురు సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో కొందరు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్.. ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళికి హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కినట్లు చెప్పారు. బస్సులో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. హఠాత్తుగా లేచి చూడగా పెద్దఎత్తున మంటలు వచ్చాయి. వెంటనే బస్సు అద్దం పగలగొట్టి బయటకు దూకేశాను. నాతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు బయటకు దూకారని ఆకాశ్ వివరించారు.

# నేడే నాగుల చవితి పర్వదినం పుట్టలో పాలు పోయడం ఆచారం

**,అక్టోబర్ నీలగిరి వార్త:**

హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపు కోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగి పోతా యని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

## ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు

## భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

**న్యూఢిల్లీ,నీలగిరి వార్త:**

ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది.

# ఆపద్బాంధవుడు నవీన్ ఆరుగుని కాపడిన యువకుడు

## కారులో ఆరుగుని హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**కర్నూలు,నీలగిరి వార్త:**

జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటు కున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపిం చిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాల య్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి పక్కకు పడిపోగా బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకు పోయింది. ఈ క్రమంలో పెట్రోల్ లీక్ కావడంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు బస్సును దగ్ధం చేశాయి. బస్సు డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

## వాయుగుండం ముప్పు ఉన్నట్లు వెల్లడి

## అప్రమత్తం అయిన ప్రభుత్వం

## అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

**అమరావతి,నీలగిరి వార్త:**

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం గుర్తించినట్లు అమరావతి వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది క్రమంగా బలపడి ఆదివారం సాయంత్రానికి వాయుగుండం గానూ, సోమవారం తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు స్టెల్లా తెలిపారు. దీని ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్టెల్లా సూచించారు. లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాతావరణ సూచించింది. తుపాను హెచ్చరికల దృష్ట్యా.. అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. శనివారం, ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. తుపాను తీవ్రతను అంచనావేసి ప్రభావిత జిల్లాల అధికారులను అప్రమత్తం చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా.. ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని, క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సహాయక చర్యల కోసం ప్రజలు విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 కు ఫోన్ చేయాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అవసరమైతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆహారం అందించాలని చెప్పారు. భారీ వర్షాల దృష్ట్యా వీలైనంత వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని హోం మంత్రి సూచించారు. ఈ నేపథ్యంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్, తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడనం నైరుతి, పశ్చిమ – మధ్య బంగాళాఖాతంలో ఈ నెల27వ తేదీకి తుపానుగా బలపడుతుందని తెలిపారు ఎండీ ప్రఖర్ జైన్. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆజ్ఞాపించారు.

# ప్రపంచంలో నెంబర్ వన్‌గా తెలుగుజాతి

## తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**అమరావతి,నీలగిరి వార్త:**

తెలుగుజాతికి తిరుగులేదని.. ప్రపంచంలో నెంబర్ వన్‌గా తయారవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచమంతా రాణిస్తున్నారని గుర్తు చేశారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారని వ్యాఖ్యానిం చారు. గల్ఫ్ దేశాల నుంచి తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. 30 ఏళ్ల ముందు ఐటీని ప్రోత్సహించానని.. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయని తెలిపారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే.. ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకు వస్తున్నామని వెల్లడించారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామని సాంకేతికత ద్వారా పాలన అందించేలా




వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న సీఎం ..15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.




# భారీ రికార్డుకు చేరువలో రోహిత్

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్‌లో ఓటమి నుంచి తప్పించుకొని, కనీసం పరువు నిలబెట్టుకోవాలని భారత్ చూస్తోంది. ఈ కీలక మ్యా చ్‌లో అందరి దృష్టి టీమిం డియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే ఉంది. అడిలైడ్ వన్డేలో 73 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఒక భారీ రికార్డును కూడా తన పేరిట లిఖించుకునే అవకాశం ఉంది. రోహిత్ శర్మ గత మ్యాచ్‌లో 73 పరుగుల ఇన్నింగ్స్‌తో ఫామ్‌లోకి రావడంతో, సిడ్నీలో అతడి నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. సిడ్నీ మైదానంలో రోహిత్ శర్మ ఇప్పటికే 9 సిక్స్‌లు కొట్టాడు. శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య కూడా వన్డేల్లో ఈ మైదానంలో 9 సిక్స్‌లు సాధించాడు. రోహిత్ శర్మ ఈ చివరి వన్డేలో కేవలం ఒక సిక్స్ కొడితే, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో వన్డేలలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆసియా క్రికెటర్‌గా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే ఈ మైదానం రోహిత్‌కు బాగా కలిసొచ్చిందని చెప్పవచ్చు. రోహిత్ ఈ మైదానంలో ఆడిన 5 వన్డే మ్యాచ్‌లలో ఏకంగా 333 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 66.60 గా ఉంది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీలో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మనే. ఈ జాబితాలో రోహిత్ తర్వాత సచిన్ టెండూల్కర్ 52కు పైగా సగటుతో 315 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సిడ్నీలో అద్భుతంగా రాణిస్తే, విరాట్ కోహ్లీ రికార్డు మాత్రం ఇక్కడ పేలవంగా ఉంది. విరాట్ కోహ్లీ ఈ మైదానంలో ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం 24.33 సగటుతో 146 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ అతను ఒకే ఒక్క హాఫ్ సెంచరీని నమోదు చేయగలిగాడు. ముఖ్యంగా ఈ సిరీస్‌లో కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఈ ఫామ్ సమస్య కారణంగా సిడ్నీలో కోహ్లీ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓడిపోయిన భారత్, చివరి వన్డే గెలిచి కనీసం పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడితే, ఆస్ట్రేలియా సిరీస్‌ను 3-0తో వైట్‌వాష్ చేస్తుంది. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో ఆస్ట్రేలియా ఇంతకుముందు భారత్‌ను క్లీన్ స్వీప్ చేయలేదు. సిడ్నీలో భారత్ రికార్డు కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ మైదానంలో భారత్, ఆస్ట్రేలియాతో ఆడిన 19 వన్డే మ్యాచ్‌లలో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు ఆఖరి మ్యాచ్‌లో ఒత్తిడిని పెంచుతున్నాయి.




# మొదలు కాబోతున్న భారత్- ఆస్ట్రేలియా టీ20 సిరీస్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని తరువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు. మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2-0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది. భారత జట్టుసూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.ఆస్ట్రేలియా జట్టు మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.




# అందరి దృష్టి కోహ్లీ పైనే..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్-ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖా తా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔట య్యా డు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.




# కుల్దీప్, అక్షర్లతో జట్టు సరైన కూర్పు

## పీయూష్ చావ్లా, హర్బజన్ సింగ్ సూచన

భారత క్రికెట్‌లో, ముఖ్యంగా ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ, జట్టు ఎంపిక ఎప్పుడూ చర్చనీయాంశమే. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డే లో భారత్ ఓటమి పాలైన తరువాత, మాజీ క్రికెటర్ల విమర్శలు మరింత పెరిగాయి. ఈ సందర్భంలో, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్పిన్నర్స్ ఒకరు చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానులను ఆలోచింపజేస్తున్నాయి. భారత జట్టు ఫ్లెక్సిబిలిటీ పేరుతో ముగ్గురు అత్యుత్తమ ఆటగాళ్లను ఒకేసారి జట్టులోకి తీసుకోవడంపై సదరు మాజీ స్పిన్నర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు మరెవరో కాదు, భారత జట్టుకు, చెన్నై తరపున కూడా ఆడిన అనుభవం ఉన్న ప్లేయర్లు పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో భారత్ మధ్య ఓవర్లలో తడబడింది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ డెప్త్ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో, జట్టు మేనేజ్‌మెంట్ కీలకమైన బౌలర్లను పక్కన పెట్టడంపై చావ్లా దృష్టి సారించారు. ఇందులో అక్షర్ పటేల్ , వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ లు ఉన్నారు. “ఈ ముగ్గురు ఆటగాళ్లలో (అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్) ఇద్దరిని మాత్రమే తుది జట్టులో ఉంచాలి” అంటూ పీయూష్ చావ్లా అభిప్రాయపడ్డారు.చావ్లా తన అభిప్రాయాన్ని మరింత వివరిస్తూ, జట్టు కూర్పు విషయంలో స్పష్టత అవసరమని తెలిపారు. భారత జట్టులో ఒక నాణ్యమైన, వికెట్ తీయగల స్పెషలిస్ట్ స్పిన్నర్ ఉండడం అత్యవసరం. కాబట్టి, కుల్దీప్ యాదవ్ను తప్పక ఆడించాలి.




# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక



తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ.ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రం గానూ రికార్డు సృష్టిం చింది.




# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.




# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సిని మాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.